بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 22. 01. 2021 (Telugu)**

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫాలు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్హు గారి విశిష్టతల ప్రస్తావన.

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 22. 01. 2021 తేదిన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

**అష్హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించారు:

ఈ రోజు నేను హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు తాలా అన్హు ప్రస్తావన ప్రారంభిసున్నాను. హజ్రత్ ఉస్మాన్ రజి విషయంలో ముందుగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా వీరు బదర్ యుద్ధంలో పాల్గొనలేక పోయినను, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి బదర్ యుద్ధ సంపదలో నుండి భాగమును ఇచ్చారు. అలా భాగస్వాములను చేసిన వారు కూడ బదర్ అనుచరులే అని నిర్ణయించిన 8 మంది అదృష్టవంతులైన అనుచరులలో వీరు కూడ ఒకరు. వారి పూర్తి పేరు ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ బిన్ అబుల్ ఆస్ బిన్ ఉమయ్యా బిన్ అబ్దుల్ శంష్ బిన్ అబ్దుల్ మన్నాఫ్ బిన్ ఖస్సి బిన్ కలాబ్. అదే విధముగా వారి వంశ వృక్షము 5వ తరంలో అబ్దుల్ మున్నాఫ్ వద్ద రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పోతుంది. హజ్రత్ ఉస్మాన్ తల్లి అమ్మమ్మ అయినా ఉమ్మే హకీమ్ బైజా బిన్తె అబ్దుల్ ముత్తలిబ్ గారు. వీరు హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తండ్రిగారైన అబ్దుల్లాహ్ గారి సొంత చెల్లెలు. హజ్రత్ ఉస్మాన్ గారి తల్లి అర్వాహ్ బిన్తె ఖురైజా హుదేబియా సంధి తరువాత ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత వారు మక్కా నుండి ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్నారు. ఆపై తమ కుమారుడైన హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ కాలంలోనే మృతి చెందే వరకు మదీనాలోనే ఉన్నారు. హజ్రత్ ఉస్మాన్ గారు తండ్రి మూర్ఖత్వపు కాలంలోనే మృతి చెందారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తె హజ్రత్ రుఖియా వివాహం హజ్రత్ ఉస్మాన్‌తో జరిపించగా, వారు బదర్ యుద్ధంలో మృతి చెందారు. అందుకని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ రెండవ కుమార్తే మరియు హజ్రత్ రుఖియా చెల్లెలు అయినా హజ్రత్ ఉమ్మే కుల్సూమ్‌తో మరల హజ్రత్ ఉస్మాన్ వివాహం జరిపించారు. అందుకనే వారు జున్నూరైన్ అని పిలువబడేవారు.

హజ్రత్ ఉస్మాన్ జననంను గూర్చి చూసినచో మనకు లభించు ఒక నమ్మకమైన ఆధారం ప్రకారం మక్కాపై ఎనుగుల సైనికులు దాడి చేసిన ఆరు సంవత్సరముల తరువాత వారు తాయిఫ్ నగరంలో జన్మించారు అని కూడ చెప్పుకోవడం జరుగుతుంది. ఇలా చూసినచో వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్న 5 సంవత్సరాలు చిన్నవారు. వారు ఇస్లాంను స్వీకరించిన విషయమును గూర్చి ఈ విధముగా కథనాలు గలవు. యజీద్ బిన్ రూమాన్ ఈ విధముగా ఉల్లేఖించారు: ఒకరోజు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ మరియు హజ్రత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ ఇరువురు కలసి హజ్రత్ జుబైర్ బిన్ అవామ్‌ను అనుసరిస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. హుజూర్ (స) వారి ఇరువురికి ఇస్లాం సందేశాన్ని అందించారు. ఆపై వారికి ఖుర్ఆన్ చదువి వినిపించారు. ఆపై వారికి ఇస్లాం హక్కులను గూర్చి తెలియజేశారు, అల్లాహ్ తాలా

నుండి లభించునట్టి గౌరవ మర్యాధలను గూర్చి వాగ్దానం చేశారు. అందుకు హ్రజత్ ఉస్మాన్ మరియు హ్రజత్ తల్హా ఇరువురు విశ్వసించారు, హుజూర్ (స) ప్రకటనను బలపర్చారు. ఆ*c* హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వసల్లం దారే అర్ఖమ్ ప్రారంభించడానికి ముందే హ్రజత్ ఉస్మాన్ ఇస్లాంను స్వీకరించారు.

ఇస్లాంను స్వీకరించిన తరువాత వారు దౌర్జన్యానికి గురి కాబడ్డారు. ముసా బిన్ ముహమ్మద్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెల్పుచున్నారు: హ్రజత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ఇస్లాంను స్వీకరించినప్పుడు వారి పిన్నాన్న హకం బిన్ అబుల్ ఆస్ బిన్ ఉమయ్య వారిని పట్టుకొని త్రాడుతో బంధించాడు. ఆపై " నీవు నీ తాత ముత్తాల ధర్మమును వీడి ఒక క్రొత్త ధర్మమును ఎంచుకుంటావా?, నీవు నీ ధర్మములోకి తిరిగి వచ్చేంత వరకు నేను నీ కట్లను విప్పను" అని భయపెట్టాడు. అందుకు హ్రజత్ ఉస్మాన్ " దేవుని ప్రమాణం! నేను ఆ నూతన ధర్మాన్ని ఎన్నటికి వదిలి పెట్టను, దాని నుండి వేరుకాలేను" అని సమాధానం ఇచ్చారు. హ్రజత్ ఉస్మాన్ తమ నూతన ధర్మముపై పటిష్టముగా ఉన్నాడని తెలుసుకున్న హకం చివరికి వారిని ఏమి చేయలేక వదిలి వేశాడు.

హ్రజత్ ఉస్మాన్ మక్కాలోనే హ్రజత్ రుఖియాను వివాహం చేసుకున్నారు. ఆపై వారితో కలిసి ఎబిసీనియా వైపు ప్రస్తానం చేశారు. హ్రజత్ ఉస్మాన్ మరియు హ్రజత్ రుఖియాల అందమైన జోడిని చూసినచో వారికి వారే ఉదాహరణగా నిలిచేవారు. కావున ఈ క్రమంలోనే అహసన జౌజైని రాహహుమా ఇన్‌సానున్ రుఖయ్యతు వ జూజుహా ఉస్మాన్ అనగా అందమైన జోడిని ఏ మానవుడైన చూడ దలచినచో వారు హ్రజత్ రుఖియా మరియు హ్రజత్ ఉస్మాన్‌లను చూడవచ్చును అని చెప్పుకునేవారు.

అబ్దుర్రహ్మాన్ బిన్ ఉస్మాన్ ఖురైషీ ఈ విధముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి తమ కుమార్తే ఇంటికి వెళ్ళగా, ఆ సమయంలో వారి కుమార్తే హ్రజత్ ఉస్మాన్ తలను కడుగుచున్నారు. ఆ దృశ్యమును చూసి హుజూర్ (స) తమ కుమార్తేతో" ఓ కుతురా! అబూ ఉబైదహ్ పట్ల బాగుగా వ్యవహరించుము. నిశ్చయముగా వీరు నా అనుచరులందరిలో గుణగణాల దృష్ట్యా అందరి కంటే ఎక్కువగా నన్ను పోలినట్లు ఉంటారు" అని తెలిపారు. ఆ*c* హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను రకరకాల ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితులను చూసి అనుచరులతో మీరు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయండి, ఆ రాజు పాలిస్తున్న దేశంలో ఎవరిపై ఎలాంటి దౌర్జన్యము చేయబడదు పైగా అది సత్యవంతమైన భూభాగము, పైగా అల్లాహ్ తాలా మీకు ఆ ప్రాంతంలో అన్ని రకాల సౌకర్యాలు అనుగ్రహించును, వాటిని మీరు పొందుతారు అని సూచించారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు అలజడుల భయంతో మరియు తమ ధర్మము ద్వారా అల్లాహ్ తాలాను చేరుకోవాలనే కోరికతో హుజూర్ (స)ను వీడి అనుచరులు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేశారు. ఈ ప్రస్థానం ఇస్లాం చరిత్రలో మొదటి ప్రస్థానం అనబడుతుంది. అలా ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయు అనుచరులలో హ్రజత్ ఉస్మాన్ మరియు ఆ*c* హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తే అయినా హ్రజత్ రుఖియా కూడ ఉన్నారు.

మక్కా వారందరు ఇస్లాంను స్వీకరించారనే వార్త ఎబిసీనియాకు వెళ్ళిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు చేరుకున్నది. ఫలితముగా ప్రస్థానం చేసిన అనుచరులు తిరిగి మక్కాకు తిరుగు ప్రయాణమైయ్యారు. అలా వారు మక్కా సమీపంనకు చేరుకోగా ఆ వార్త నిజంకాదని తెలిసింది. అందుకని ఈ అనుచరులు ఇతరుల అభయంతో రహస్యముగా మక్కాలోకి ప్రవేశించారు. అలా ఎబిసీనియా నుండి వచ్చి మరల మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిన వారిలో హ్రజత్ ఉస్మాన్ వారి శ్రీమతి మరియు ఆ*c* హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తే అయినా హ్రజత్ రుఖియా కూడ ఉన్నారు.

హ్రజత్ ఉస్మాన్ మదీనా వైపు ప్రస్థానం చేయడం, అక్కడ సోదరత్వంను ఏర్పాటు చేయడం వంటి విషయాలను గూర్చి ఈ క్రింది కథనాలు మనకు లభిస్తాయి.

హ్రజత్ జాఫర్ బిన్ జుబైర్ ఈ విధముగా తెలిపారు: హ్రజత్ ఉస్మాన్ మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసినప్పుడు మదీనాలోని బనూ నజ్జార్ తెగకు చెందిన హ్రజత్ హస్సాన్ బిన్ సాబిత్ సోదరుడైన హ్రజత్ ఔస్

బిన్ సాబిత్ గృహములో బస చేశారు. మూసా బిన్ ముహమ్మద్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈవిధముగా తెలిపారు:

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ల మధ్య సోదరత్వంను ఏర్పర్చినారు. మరొక కథనములో హజ్రత్ ఉస్మాన్ మరయు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్య సోదరత్వం ఏర్పర్చినట్లు గలదు. ఈ క్రమంలోనే తబ్ఖాతుల్ కుబ్రాలో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఇబ్నే లబీబ ఇలా తెలిపారు: హజ్రత్ ఉస్మాన్ కట్టడి చేయబడినప్పుడు అనగా వారి చివరి క్షణాలలో శత్రువులు వారిని కట్టడి చేసి అనేక రకాల నిబంధనలను విధించినప్పుడు వారు తమ ఎత్తైన భవనపు వెంటి లేటర్ నుండి బయటకు చూస్తూ మీలో తల్హా ఉన్నాడా? అని ప్రజలను అడిగారు. అందుకు తల్హా అవును అని సమాధానం ఇచ్చారు.

హజ్రత్ రుఖియా మృతి చెందిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ రెండవ కుమార్తే అయినా హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ వివాహం హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్‌తో జరిపించారు. హజ్రత్ అబూ హురైరహ్ ఈ విధముగా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్‌ను మస్జిద్ ద్వారము వద్ద కలిసారు. ఆపై వారితో " ఉస్మాన్ ! వీరు జిబ్రాయిల్, రుఖియాకు చెల్లించిన హఖ్ మెహర్ మరియు రుఖియా పట్ల నీవు చూపిన వ్యవహారంకు ఉమ్మే కుల్సూమ్‌తో నీ వివాహంను అల్లాహ్ తాలా జరిపించాడు" అని నాకు కబురు అందించాడు. అనగా రెండవ కుమార్తేను కూడ హజ్రత్ ఉస్మాన్‌కు ఇచ్చి వివాహం చేయమని ఆదేశించినాడు.

హజ్రత్ ఆయిషా ఈ విధముగా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ వివాహం హజ్రత్ ఉస్మాన్‌తో జరిపించిన తరువాత హజ్రత్ ఉమ్మే అయిమన్‌తో " నా కూతురు ఉమ్మే కుల్సూమ్‌ను సింగారించి ఉస్మాన్ ఇంట్లో అప్పగించి రండి, వారి ముందు వాయిద్యాలు మ్రోగించండి" అని ఆదేశించారు. కావున అలానే చేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు రోజుల తరువాత హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ ఇంటికి చేరుకొని "ఓ నా కుమార్తే! నీవు హజ్రత్ ఉస్మాన్‌ను అర్థం చేసుకున్నావా?" అని ప్రశ్నించగా అందుకు వారు "ఉస్మాన్ చాలా మంచివారు" అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ హజ్రత్ ఉస్మాన్‌తో హిజ్రి 9వ సంవత్సరం వరకు వైవాహిక జీవితాన్ని గడిపారు. ఆ తరువాత వారు అనారోగ్యమునకు గురై మృతి చెందారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జనాజ నమాజ్‌ను చదువించారు. ఆపై వారి సమాధి వద్దనే కూర్చుండిపోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ మృతిపై ఇలా అన్నారు. ఒకవేళ నాకు మూడవ కుమార్తే ఉన్నచో ఆ కుమార్తేను కూడ నేను ఉస్మాన్‌కు ఇచ్చి వివాహం చేసేవాడిని. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకచోట నుండి వెళ్ళుచుండగా అక్కడ హజ్రత్ ఉస్మాన్ కూర్చొని ఉండడాన్ని చూశారు. ఆ సమయంలో తమ భార్య మరియు హుజూర్ (స) కుమార్తే అయినా హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ మృతిని గుర్తుచేసుకొని ఏడుస్తున్నారు. మరల కథకుడు ఇలా తెలిపారు: ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా వారి ఇద్దరు మిత్రులు అనగా హజ్రత్ అబూబకర్ , హజ్రత్ ఉమర్ లు ఉన్నారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " ఓ ఉస్మాన్! నీవు ఎందుకు ఏడుస్తున్నావు?" అని అడిగి తెలుసుకోగా, అందుకు హజ్రత్ ఉస్మాన్ " ఓ దైవ ప్రవక్త! సల్లల్లాహు అలైహి వసల్లం మీ అల్లుడిగా కొనసాగే భాగ్యం కోల్పోయాను అనే బాధతో ఏడుస్తున్నాను, ఎందుకనగా మీ ఇద్దరు కుమార్తెలు మృతి చెందారు కదా!" అని సమాధానం ఇచ్చారు. అందుకు హుజూర్ (స) " ఏద్వకుము! నా ప్రాణాలు ఆధీనంలో ఉన్నటు వంటి దేవుని ప్రమాణం! ఒకవేళ నాకు వంద మంది కుమార్తెలు ఉండి, వారిలో ఒక్కొక్కరు మృతి చెందుచున్నను చివరికి వంద మందిలో ఒక్కరిని వదలకుండా ఒక్కొక్క కుమార్తె తరువాత మరొక కుమార్తే వివాహంను నీతోనే జరిపించేవాడిని" అని అన్నారు. మొత్తానికి ఇరువైపుల ప్రేమాభిమానాలను వ్యక్తపర్చు విధానం ఇది. హజ్రత్ ఉస్మాన్‌కు బాధ ఉండేది. వారికి ఉన్నటు వంటి బంధాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొనసాగించారు

పైగా ఈ బంధం కొనసాగుతుందనే నమ్మకాన్ని కల్గించారు.

నేడు నేను సూచించదలచిన విషయము ఏమనగా పాకిస్తాన్, అల్ జజాయిర్‌లోని ఖైదీల కొరకు కూడ ప్రత్యేకంగా దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారి విడుదలకు తగిన ఏర్పాట్లు చేయుగాక! పాకిస్తాన్‌లోని ఇతర సాధారణ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. అక్కడ శాంతియుతంగా జీవితము గడుపుటకు అహ్మదీయులను అల్లాహ్ తఆలా కరుణించుగాక! అహ్మదియ్య సంస్థ వ్యతిరేకులకు అల్లాహ్ తఆలా తెలివి, తేటలు సమర్పించుగాక! లేనిచో వారితో అల్లాహ్ తఆలా ఎలా వ్యవహరించదలచెనో అలా త్వరగా వ్యవహరించుగాక!. వారి నుండి మాకు త్వరగా విముక్తి కల్పించుగాక! అహ్మదీయులమైన మనము ప్రత్యేకంగా పాకిస్తాన్‌లోని అహ్మదీయులు నేడు నవాఫిల్, దుఆలు, దానముల వైపు ప్రత్యేకంగా దృష్టి సారించండి. అల్లాహ్ తఆలా వారికి తన రక్షణ, శాంతిని ప్రసాదించుగాక!.

నమాజుల తర్వాత నేను కొన్ని పరోక్ష అంత్యక్రియ ప్రార్ధనలు చదివింతును. ఆయా మృతుల గురించి కూడ ప్రస్తావింతును. అనంతరం గౌ॥ మౌలానా సుల్తాన్ మహ్మూద్ అన్వర్ మాజీ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్యహ్, నాజిర్ ఖిద్మతె దర్వేషాన్, మౌలానా ముహమ్మద్ ఉమర్ మాజీ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్యహ్ ఖాదియాన్, గౌ॥ హబీబ్ అహ్మద్ మురబ్బి సిల్సిలహ్ రబ్వా, గౌ॥ బద్రుజ్జమాఁ ఇంగ్లాండ్, గౌ॥ మన్సూర్ అహ్మద్ తహ్సీన్ రబ్వా, గౌ॥ డా॥ ఏదీ ఇబ్రాహీమ్ మవాన్గా తన్జానియా, గౌ॥ సుఘ్రా బేగం భర్త దీన్ ముహమ్మద్ నన్గ్లీ దర్వేష్ ఖాదియాన్, చౌధ్రి కరామతుల్లాహ్ ఇంగ్లాండ్, గౌ॥ చౌధ్రీ మునవ్వర్ ఖాలిద్ జర్మనీ, గౌ॥ నసీరహ్ బేగం భర్త అహ్మద్ సాదిఖ్ తాహిర్ మహ్మూద్ బంగ్లాదేశ్, గౌ॥ రఫీవుద్దీన్ బట్ వాహ్ కేంట్ గారల సద్గుణములను ప్రస్తావించిరి.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహు వనష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |